వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 02 జూలై 2023

మెరుగైన సేవలందించడమే జగనన్న సురక్ష ప్రధాన లక్ష్యం

కలెక్టర్ విజయ రామరాజు

గోపవరం,జులై 1 ప్రభాతవార్త;

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయరామరాజు

ప్రజలకు మెరుగైన సేవలందించడమే జగనన్న సురక్ష ప్రధాన లక్ష్యం అని కలెక్టర్ విజయరామరాజు అన్నారు. మండలంలోని చిన్న గోపవరం సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కల్టెర్ విజయరామరాజు ఆకస్మికంగా తనిఖీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ ఆకుల వెంకట రమణ పాల్గొని పలు రకాలైన అంశాలను ప్రజలకు వివరించారు. అనంతరం సర్వేలో గుర్తించిన పలు రకాలైన 149 దృవీకరణ పత్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హరి నారాయణ,తాహశీల్దారు దామేదర్‌రెడ్డి,కార్యదర్శి విజయకుమార్,మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, ఎంపిటిసి సరస్వతమ్మ,ఏపిఐఐసి డైరెక్టర్ గోపవరం ప్రభాకర్‌రెడ్డి,సర్పంచి వెంకటలక్షమ్మ,ఎంఎస్ఓ నాగరాజు,ఆయా శాఖాదికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సౌమ్యనాథస్వామి సన్నిధిలో జిల్లా జడ్జి

నందలూరు, జులై 1

ప్రభాతవార్త

సౌమ్యనాథస్వామి ఆలయంలో జిల్లా జడ్జి

నందలూరు మండలంలో గల ప్రసిద్ధిగాంచిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీసౌమ్య నాథస్వామి దేవస్థానాన్ని కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నపూర్ణమ్మ కుటుంబ సమేతంగా సందర్శించారు. నందలూరు జూనియర్ న్యాయమూర్తి కె.లత ఆధ్వర్యంలో ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత గురించి వివరించి ఆలయ మర్యాదలతో శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నందలూరు బార్ అసోసియేషన్ అడ్వకేట్‌లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బీరం శ్రీధర్ రెడ్డి స్కూల్‌లో విద్యార్థి అనుమానాస్పద మృతి..

విద్యార్థి ఒంటిపై గాయాలు - ప్రథమ చికిత్స చేయించని స్కూల్ యాజమాన్యం

బాధ్యులను కటినంగా శిక్షించాలి - తల్లిదండ్రులకు కడుపుకోత

ఖాజీపేట, జూలై 01, ప్రభాతవార్త :

పాఠశాల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన సోహైల్, పాఠశాల వద్ద ధర్నా చేస్తున్న మృతుని బాధితులు

ఖాజీపేట మండలం కొత్త నెల్లూరు గ్రామ సమీపంలో ఉన్న టువంటి బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్ నందు ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి సోహైల్ శనివారం అనుమానాదాస్పదంగా మృతి చెందాడు. పాఠశాల యాజమాన్య కథనం ప్రకారం శనివారం నాడు తెల్లవారుజామున ఐదు గంటలకి విద్యార్థి సోహైల్‌కి కడుపు నొప్పి వచ్చిందని తెలిపాడని వెంటనే తల్లిదండ్రులకు సమాచారం అందించామని విద్యార్థి తల్లిదండ్రులు వచ్చి సోహైల్‌ని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ మరణించాడని చెబుతున్నారు. కానీ వాస్తవ పరిస్థితుల్లోకి వేళ్తే విద్యార్థి ఒంటిపైన అనేక అనేక గాయాలు ఉన్నాయి. నిజానికి కడుపునొప్పి వస్తే అత్యవసరంగా చికిత్స చేయవలసిన బాధ్యత స్కూల్ యాజమాన్యానిదే. కాని విద్యార్థికి చికిత్స చేయించడంలో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వహించడం కారణంగా విద్యార్థి మృతి చెందడం జరిగింది. ఉన్నతాధికారులు ఈ మృతిపై లోతుగా విచారణ జరిపితే నిజాలు బయటకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ కనీసం ఒక ఆర్.ఎం.పి డాక్టర్ని అందుబాటులో ఉంచాలన్న కనీస స్పృహ లేని స్థితిలో యాజమాన్యం ఉంది. వైద్యుడు అందుబాటులో లేడు అనుకుంటే అత్యవసర చికిత్స కోసం విద్యార్థి తల్లిదండ్రులు పులివెందుల నుండి వచ్చే లోపు ఎందుకు హాస్పిటల్ కు తీసుకెళ్ళి చూపించలేదు అన్నది ఇక్కడ ఉత్పన్నమవుతున్న మొదటి అనుమానం. తర్వాత సోహైల్ శరీర అంతర్ భాగాలపైన పలుచోట్ల గాయాలు ఉండడం గుర్తించినటువంటి తల్లిదండ్రులు మృతదేహంతో పాఠశాల వద్దకు చేరుకోగా వారిని లోపలికి రానీయకుండా పాఠశాల సిబ్బంది ఎందుకు గేట్లు వేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.. సంఘటన జరిగిన కొద్ది సేపటికే పోలీసులు అక్కడికి చేరుకోవడం జరిగింది. ఉన్నతాధికారుల బృందం ఆగమేఘాల మీద అక్కడి చోరుకోవడం కొసమెరపు. .హాస్టల్ సిబ్బంది దాష్టీకానికి అభం శుభం తెలియని విద్యార్థి మృతిచెందడం దారుణం. అపరిమిత రాజకీయ పలుకుబడి డబ్బుంటే దేన్నైనా మేనేజ్ చేయగలము అనే ధీమాతో యాజమాన్యం సరైన విధంగా స్పందించలేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు . హాస్టల్ లో ఏమిజరిగిందో తెలుసుకోవడానికి సి.సి టీవీ ఫుటేజ్ ఇవ్వమని అడిగినా యాజమాన్యం స్పందించలేదు. ఏది ఏమైనా హాస్టల్ సిబ్బంది తీరు యాజమాన్య నిర్లక్ష్య వైఖరి కలగలిపి ఒక విద్యార్థి యొక్క నిండు ప్రాణాన్ని బలి తీసుకుని ఒకే పుత్రున్ని కలిగి ఉన్న తల్లిదండ్రులకు పుత్ర శోకాన్ని మిగిల్చారు. మంచి మార్కులతో ఉత్తీర్ణుడై హాస్టల్ నుంచి గర్వంగా వస్తాడు అనుకున్న తమ కొడుకు శవాన్ని తమకు అప్పగించారని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులకు చెంది సోహైల్ నిండు ప్రాణాన్ని బలితీసుకున్న హాస్టల్ సిబ్బంది పై, పాఠశాల యాజమాన్యం పై విచారణ కమిటి ఏర్పాటు చేసి నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉద్రిక్తత పరిస్థితుల మధ్య పోలీసులు సోహెల్ మృతదేహాన్ని శవపరీక్షలు కోసం శవ పరీక్షలు కోసం కడప రిమ్స్‌కు తరలించారు. ఈ విషయంపై కడప జిల్లా విద్యాశాఖాధికారిని వివరణ కోరగా ఆ పాఠశాలకు ఉన్న అనుమతులన్ని రద్దు చేయడం జరిగిందని తెలిపారు.

టమోటా ధరలు తగ్గేదేలా...!

మదనపల్లెలో రెండవరోజు అవే ధరలే - మార్కెట్‌యార్డులో హోల్‌సేల్ కిలో రూ.124

-సామాన్యునికి అందుబాటులో లేని విధంగా ధరలు

మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :

టమోటా ధరలు తగ్గేదేలేదంటూ శనివారం రెండవ రోజు కూడా మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డులో కేజి టమోటా రూ.124లు అత్యధిక ధర పలికింది. మార్కెట్ యార్డులో హోలేసేల్ ధరలే అత్యధికంగా ఉండడం వల్ల సామాన్యునికి అందుబాటులో లేకుండా పోతోంది. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఏర్పడడం వల్ల ధరలు ఊహించని విధంగా పెరిగాయంటూ వ్యాపారస్తులు చెబుతున్నారు. నిన్న పలికిన ధరలే రెండవ రోజు యదావిధిగా పలికాయి. పదికిలోల టమోటా బాక్స్ మొదటిరకం రూ.1100 నుంచి 1240ల వరకు ధర పలికింది. 30కేజీల బాక్స్ రూ. 3720లు ధర పలకింది. 726మెట్రిక్ టన్నులు మార్కెట్‌కు వచ్చాయి. దిగుబడి తగ్గడం, ఇతర రాష్ట్రాల్లో టమోటాకు డిమాండ్ ఏర్పడడంతో గత వారం రోజులుగా ధరలు పెరుగుతున్నాయి. బయట ప్రాంతాల్లో కిలో రూ.150ల వరకు ధరలు పలుకుతుండడంతో ప్రభుత్వం మార్కెట్‌యార్డులో కిలో టమోటాలు రూ.50లు కొనుగోలు చేసి రైతుబజారులో విక్రయిస్తున్నారు. అయితే మదనపల్లె రైతు బజారు లేకపోవడం వల్ల టమోటా వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. టమోటాలను కొనుగోలు చేయాలంటేనే వినియోగదారులు బొబెలెత్తుతున్నారు. టమోటాకు బంగారు ధరలు పలుకుతుండడంతో సాగు చేసిన టమోటా రైతులు ఆనందోత్సవాల్లో ఉంటున్నారు. మార్కెట్‌యార్డులో కూడా ఎలాంటి జాక్‌పాట్, కమీషన్ లేకుండా ఛైర్‌పర్సన్ తట్టి శారదమ్మ, సెక్రటరీ అభిలాష్‌లు మార్కెట్‌యార్డులో ఫ్రిర్యాద్ బాక్సులు ఏర్పాటు చేశారు. రైతులకు అన్ని విధాల సౌకర్యాలు సైతం కల్పిస్తున్నారు. ఈ ధరలు ఇంకా ఎన్నాళ్ళు ఉంటాయంటూ పలువురు చర్చించుకోవడం జరుగుతోంది. రాష్ట్రంలోనే టమోటా వ్యాపార లావాదేవీలకు మార్కెట్‌యార్డు పేరు పొందింది. ఏది ఏమైనా టమోటా ధరలు ఆకాశానంటుతుండడంతో టమోటాను బంగారు వస్తువులా చూసుకొంటున్నారు.

వైకాపా దౌర్జన్యాలు అడ్డుకుంటాం

దువ్వూరు, జులై 1, ప్రభాతవార్త:

సామాన్య మానవునిపై వైకాపా ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్య కాండను చట్టబద్దంగా అడ్డుకుంటామని మైదుకూరు తెదేపా ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని చింతకుంట గ్రామంలో తెదేపా ఆదేశాల మేరకు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాల గురించి తెలిపారు. బీసీ రక్షణ చట్టం, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 3 గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. వైకాపా ప్రభుత్వంలో బడుగు బలహీనులకు రక్షణ లేదని భూములు ఆక్రమిస్తున్నారని అలాగే మట్టి, ఇసుక దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ఖాజీపేట మండలంలోని తొడమలదిన్నె గ్రామంలో తన భూమిని అమ్ముకునేందుకు ఆన్‌లైన్ చేయకపోవడంతో రైతు ఆత్మహత్య చేసుకున్నాడని ఇది ప్రభుత్వ హత్యే అన్నారు. రైతు కుటుంబానికి రూ.25లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖాజీపేట మండలంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో బాలుడు మృతి చెందాడని అక్కడ యాజమాన్యం రౌడీయిజం చేస్తూ బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. తాను గత 2 సార్లు ఓడిపోయానని ఈసారి తనను గెలిపించాలని మైదుకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ హుసేన్ సాహెబ్, సంజీవరెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

రూ.130 కోట్లు నిధులు పట్టణాభివృద్ధికి ఉపయోగపడేనా?

ఇప్పటికి రూ.35 కోట్లు మాత్రమే ఖర్చు - వాటిలో రూ.18 కోట్లు మాత్రమే బిల్లులు చెల్లింపు

మిగిలిన బిల్లుల కోసం కాంట్రాక్టర్లు ఎదురుచూపులు - మిగిలిన రూ.95 కోట్లు ఖర్చు చేసేనా?

ఎన్నికల సమయానికి ఇచ్చిన నిధులు సద్వినియోగమయ్యేనా?

బద్వేలు, జూలై 01 ప్రభాతవార్త :

సీసీ రోడ్లతో కళకళలాడుతున్న కొన్ని వార్డులు.
దయనీయంగా మారిన శివా నగర్ రహదారి.

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బద్వేలు పట్టణ అభివృద్ధి కోసం 130 కోట్ల 60 లక్షలు రూపాయలు నిధులు విడుదల చేసినప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోవడంలో ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలమవుతున్నారు. బద్వేలు ఉప ఎన్నిక పుణ్యమా అంటూ ముఖ్యమంత్రి బద్వేలు పర్యటనకు వచ్చిన సందర్భంగా పట్టణానికి వరాల జల్లులు కురిపించినప్పటికీ వాటిని వినియోగించుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. రూ.130 కోట్లు టెండర్లు అయిన వెంటనే వేగంగా కాంట్రాక్టర్లు రూ.35 కోట్లు పనులు చేసినప్పటికీ వాటిలో నాణ్యత లోపించడంతో క్వాలిటీ కంట్రోల్ అధికారులు బిల్లులు నిలిపివేయడంతో కాంట్రాక్టర్లు సందిగ్ధంలో పడ్డారు. అనేక దఫాలు చర్చలు, సమావేశాలు, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పై ఒత్తిళ్లు రావడంతో పనులు జరిగిన రూ. 35 కోట్లలో రూ.18 కోట్లు మాత్రమే నిధులు వచ్చినట్లు సమాచారం. మిగిలిన బిల్లులు ఎప్పుడొస్తాయని కాంట్రాక్టర్లు ఎదురుచూస్తున్నారు తప్ప, మిగిలిన రూ.95 కోట్లు నిధులు ఎలా ఖర్చు చేయాలో కూడా ఆలోచించడం లేదు. చేసిన పనులకే సాకులు పెట్టి అధిక శాతంలో పర్సంటేజీలు తీసుకుంటున్నారని, మిగిలిన పనులు చేయడం సాధ్యం కాదని కొంత మంది కాంట్రాక్టర్లు ఇప్పటికే చేతులెత్తేసినట్లు సమాచారం. ఈ బిల్లులు, చెల్లింపులు, పర్సంటేజీలపై అనేక దఫాలుగా ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి ఆధ్వర్యంలో కాంట్రాక్టర్లందరూ చర్చలు జరపడమేగాక ఒకానొక సమయంలో అధినాయకునిపై ఆగ్రహం కూడా వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇటువంటి సమయంలో మిగిలిన నిధులు ఎలా ఖర్చు చేస్తారో తెలియదు కానీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బద్వేలుకు కురిపించిన వరాలను సద్వినియోగం చేసుకోవడంలో పూర్తిగా విఫలమైనట్లు స్పష్టంగా కనపడుతుంది. 6 నెలలు దాటితే ఎన్నికల సమయం ముందు ఎలాంటి బిల్లులు, చెల్లింపులు ఉండవు, ఎలాంటి పనులకు అనుమతులు ఉండవు, కానీ మన కాంట్రాక్టర్లు మాత్రం ఇక పనులు చేయమని తెగేసి చెప్పినట్లు తెలుస్తుంది. ఇక రూ.95 కోట్లు నిధులు వెనక్కి వెళుతాయో? లేక మురిగిపోతాయో తెలియదు కానీ ఇచ్చిన అవకాశాన్ని మన ప్రజా ప్రతినిధులు సద్వినియోగం చేసుకోలేకపోతే భవిష్యత్తులో ఇలాంటి అవకాశాలు వచ్చే పరిస్థితి కూడా కనపడడం లేదని పలువురు పార్టీల నేతలు వైసీపీ పెద్దలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే దాదాపుగా అన్ని ప్రాంతాలు రోడ్లతో వార్డులన్నీ కళకళలాడుతుంటే కొన్ని ప్రాంతాల్లో రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతుంటే ఇటువంటి సమయంలో రూ.95 కోట్లు ద్వారా పట్టణంలో అన్ని సీసీ రోడ్లతో పాటు పార్కులు, నాగుల చెరువు అభివృద్ధి లాంటివి జరిగే అవకాశం ఉన్నా సద్వినియోగం చేసుకోవడం లేదని మండిపడుతున్నారు. బద్వేలుపై ముఖ్యమంత్రి ప్రేమ చూపుతున్నారని చెప్పుకుంటున్నారే తప్ప ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతే ప్రేమ చూపినా ఫలితం ఉండదని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. 130 కోట్ల 60 లక్షల రూపాయలు నిధులు పట్టణ అభివృద్ధికి ఇచ్చిన వెంటనే ఒక ప్రణాళిక ప్రకారం పనులు ప్రారంభించి ఉంటే ఈ రోజు బద్వేలు అభివృద్ధి ఏ స్థాయిలో ఉండేదో ఊహించలేం. కానీ ఆదిలోనే హంసపాది అన్నట్లుగా రోడ్లు ప్రారంభించిన కొద్ది రోజులకే నాణ్యత లోపించి బిల్లులు చెల్లింపులో జాప్యం జరగడంలో కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు. మిగిలిన బిల్లులు ఎప్పుడొస్తాయో తెలియదు, తెచ్చిన అప్పులు తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్నామని కాంట్రాక్టర్లు ఇక పనుల జోలికే రామన్నట్లుగా తెగేసి చెబుతున్నారు. కానీ రూ.130 కోట్లు పనులకు టెండర్లు పాడిన కాంట్రాక్టర్లు ఏ విధంగా మిగిలిన నిధులను ఖర్చు చేసి అభివృద్ధి కోసం పాటుపడుతారో? లేక చేతులెత్తేస్తారో? తెలియదు కానీ మొత్తం మీద నిధులను సద్వినియోగం చేసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నట్లు కనపడుతుందని పట్టణవాసులు మండిపడుతున్నారు.

ఉపాధి హామీలో చేతివాటం

రాయచోటి, జూలై 1 ప్రభాతవార్త :

రాయచోటి నియోజకవర్గం పరిధిలోని రామాపురం లక్కిరెడ్డిపల్లె రాయచోటి సంబేపల్లి గాలివీడు చిన్నమండెం మండలాల్లో ఉపాధి పథకం ద్వారా అనేక పేద కూలీల కుటుంబాలు లబ్ధి పొందుతున్న దానికి సమాంతరంగా ఈ పనుల పర్యవేక్షణ కోసం నియమించిన సిబ్బంది చేతివాటం కారణంగా వారికి రెండింతలు లబ్ది చేకూరుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత వేసవి కాలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద భారీగా కూలీలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్నారు. వాస్తవానికి ఈ సంఖ్యకు అటు ఇటుగా కూలీలు పనిచేస్తుంటారు. ఉపాధి హామీ పథకం సిబ్బంది ముందుగానే పనులను గుర్తించి మంజూరుకు పంపించి అనుమతులు తీసుకుంటారు వీటిలో చిన్న చెరువులు గుంటలు కాలువలు రోడ్ల నిర్మాణాలు తదితర పనులు ఉంటాయి కూలీలకు కనీస వేతన చట్టం కింద రోజుకు 270 రూపాయలు చెల్లించాల్సి ఉంది ఈ పనులు చేయించే విషయంలో కొందరు ఉపాధి హామీ సిబ్బంది చేతివాటం చూపుతున్నట్టు ఆరోపణలు భారీగా వినిపిస్తున్నాయి 20 మంది కూలీలు ఒక బృందంగా ఏర్పడితే వారికి ఒక మేటు నియమించబడతారు ఈ మేట్ ఆధ్వర్యంలోనే కేటాయించిన పనులు చేయాల్సి ఉంటుంది ఈ ప్రక్రియ అంతా మేట్ చేతుల్లోనే ఉంటుంది బృందంలో ఏ ఒక్కరు రాకున్నా వారికి హాజరు మినహాయించి మిగిలిన వారిని ఫోటో తీసి కార్యాలయానికి పంపించాల్సి ఉంది ఇటీవల ఐదు గ్రూపులకు ఒక మేటును నియమించి నూరు మంది చేత పనిచేస్తున్నారు. ఎంతమంది గైరాజరైతే వారిని మినహాయించి మిగిలిన వారికి మాస్టర్లు వేయాల్సి ఉండగా పనిలోకి రాని వారికి మాస్టర్లు వేస్తూ తద్వారా వచ్చే సొమ్ముల్లో చెరి సగం దామాషా ప్రకారం వాటాలు పంచుకుంటున్నట్టు బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి

ఒక్క కూలీ నుంచి రూ.100 వసూల్

ప్రతి ఉపాధి హామీ కూలి నుంచి వారానికి రూ. 100 లు చొప్పున మేట్, ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్ వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై ఎవరైనా ప్రశ్నిస్తే మీరు ఏ రోజైనా రాకుంటే ఆరోజు మాస్టర్ వేస్తున్నాము కదా అని చెబుతున్నారని కూలీల ప్రధానమైన ఆరోపణ. నియోజవర్గంలో దాదాపు 40 వేల మంది కూలీలు పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. ఒక్క కూలి మనిషి నుంచి వారానికి రూ.100లు వసూలు చేస్తే 40 లక్షల రూపాయలు ఉపాధి హామీ సిబ్బంది జేబుల్లోకి వెళ్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అసలు పనులకే హాజరు కాని వారికి కూడా మస్టల్ వేయడం ద్వారా వారానికి వచ్చే 1620 రూపాయల నుంచి సగం సొమ్మును మెట్‌లు దండుకోవడం ద్వారా లక్షలాది రూపాయలు వారి జేబుల్లోకి వెళ్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా అధికారులు దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని పలువురు కూలీలు కోరుతున్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే 'జగనన్న సురక్ష' కార్యక్రమం లక్ష్యం

ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకొంటాం

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేటలో యువకునికి సర్టిఫికెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి

రాజంపేట అర్బన్, జులై 1 ప్రభాతవార్త

ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం రాజంపేట మున్సిపాలిటి పరిధిలో బాలికల హైస్కూల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే మందరం, తాళ్లపాక పంచాయతిల్లో ఏర్పాటు చేసిన సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. అలాగే విద్యా సంస్థలు తెరిచిన నేపథ్యంలో సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసినవారికి కార్యక్రమంలోనే అందజేశారు. రేషన్‌కార్డుల్లో సవరణలు, ఇతర సర్టిఫికెట్లను కూడా దరఖాస్తు చేసిన వెంటనే ఎలాంటి రుసుం లేకుండా అందజేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటి అభివృద్ధి కోసం నిధులను మంజూరు అయ్యేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అధికారులు ప్రజల వద్దకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు, సమస్యలను తెలుసుకుని ప్రభుత్వ ఉద్దేశ్యాలను, లక్ష్యాలను వివరించాలన్నారు. ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడంతో పాటు అధికారులను ఇళ్లవద్దకే పంపడానికి కారణం ప్రజలకు సుపరిపాలన అందించేందుకే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డితో కలిసి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అలాగే మందరం, తాళ్లపాకలో జరిగిన కార్యక్రమాల్లో తహశీల్దారు సుబ్రమణ్యం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డి, వైకాపా నేతలు మర్రి రవి, వడ్డె రమణ, తంబెల వేణుగోపాల్‌రెడ్డి, యోగీశ్వర్‌రెడ్డి, పోలి మురళి, వెలగచర్ల గంగిరెడ్డి తదితరులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా

కడప కార్పొరేషన్, జూలై 01, ప్రభాతవార్త :

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ.. వంద శాతం సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందాలనే ప్రధాన ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం.. "జగనన్న సురక్ష" అనే కార్యక్రమాన్ని అమలు చేస్తోందని. ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పేర్కొన్నారు. శనివారం కడప నగరంలోని 1, 2, 13, 40వ డివిజన్లలోని 8 సచివాలయాల్లో.. ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి "జగనన్న సురక్ష" శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వీస్ రిక్వెస్ట్ స్పాట్ రిజిస్ట్రేషన్, దరఖాస్తుల పరిశీలన కౌంటర్లను ఆయన పరిశీలించి.. శిబిరానికి హాజ రైన స్థానిక ప్రజలను పలకరించి.. ప్రభుత్వ సేవల గురించి అడిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ఏ ఒక్కరి నోటా కూడా ప్రభుత్వ పథకాల ఫలాలు అందలేదనే మాట రాకూడదని అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. "జగనన్న సురక్ష" కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి.. ప్రభుత్వ పథకాలు, సేవలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. గత వారం రోజులుగా జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో వాలంటీర్లు ఇంటింటి సర్వే చేసి అవసరమైన సేవలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారన్నారు. వాటిని సచివాలయాల వారీగా "జగనన్న సురక్ష" శిబిరాల్లో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం తహసీల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయన్నారు. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన.. ఇలా వివిధ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. ఈ పథకాలు ఇప్పటికే 99 శాతానికి పైగా లబ్దిదారులకు చేరవయ్యాయని..వివిధ కారణాల వల్ల పథకాలు అందకుండా మిగిలిపోయిన వారికి కూడా పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. సురక్ష శిబిరాలలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తదితరాలకు సంబంధించి పలు రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, స్థానిక తహశీల్దార్ శివ రామిరెడ్డి, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ గిరీష పిఎస్

రాయచోటి, జూలై 01 ప్రభాతవార్త :

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఎటువంటి సర్వీస్ ఛార్జి లేకుండానే అవసరమైన సర్టిఫికెట్లు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ గిరిష పిఎస్ పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని మాసాపేట-1 శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కలెక్టర్ గిరీష పిఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా ఇవ్వడంతో పాటు మరే ఇతర అవసరమైన సర్టిఫికెట్లను కూడా త్వరితగతిన ఇవ్వడం జరుగుతోందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, డీఈవో పురుషోత్తం, జగనన్న సురక్ష మండల స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, మాసాపేట వార్డ్ కౌన్సిలర్లు పద్మావతమ్మ, ఈశ్వర్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రజలకు రక్షణ

ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి

పీలేరు, జూలై 01

కేంద్ర కారాగారాన్ని సందర్శించిన జడ్జీ

కడప లీగల్, జులై 1, ప్రభాతవార్త:

కడప పట్టణంలోని పురుషుల, మహిళా కేంద్ర కారాగారాన్ని శనివారం నాడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జీ ప్రదీప్ కుమార్ సందర్శించారు. ఇందులో భాగంగా కేంద్ర కారాగారంలో ఉన్న ఖైదీలతో ఆయన ముఖాముఖి మాట్లాడి వారికి కేంద్ర కారాగారంలో ఉన్న వసతులు అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న మహిళ, పురుష ఖైదీలతో అక్కడ అందుతున్న వైద్య సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వారికి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి వసతులు, వారికున్న హక్కులు అంశాలను వివరించారు. ఆయన పరిశీలనలో ఖైదీల హాజరు, వైద్య సదుపాయాలు అంశాలను ఆరా తీశారు. కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న మానసిక వ్యాధులతో ఉన్న ఖైదీలతో ఆయన మాట్లాడారు. వారికి అందుతున్న మందులు, ఆహారం, వసతులు తదితర అంశాలను పరిశీలించి మానసిక వ్యాధులతో బాధపడుతున్న ఖైదీలకు సకాలంలో మందులు, మాత్రలు ఇవ్వాలని, అలాగే డాక్టర్ల సూచనల మేరకు ఆహారం అందజేయాలన్నారు. కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తేవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళా, పురుషుల కేంద్ర కారాగార జైలర్లు, వైద్యాధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలు అందించాలి

కడప ఎడ్యుకేషన్, జులై 1, ప్రభాతవార్త:

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వమే పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్వైఎఫ్) ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని డీఆర్ఓ గంగాధర్‌గౌడ్‌కు ఆర్ఎస్వైఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లా డుతూ.. కళాశాలలో ప్రారంభించి నెల రోజులు గడుస్తున్నా ఇంత వరకు ప్రభుత్వ జూని యర్ కళాశాలలో చదువుతున్న విద్యార్తులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వకపోవ డం దారుణమన్నారు. పాఠ్య పుస్తకాలు లేకపోవడం వల్ల విద్యార్థులు చెప్పే పాఠాలు అర్థం కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే పాఠ్య పుస్త కాలు ప్రభుత్వం అందించి వారి జీవితాన్ని నిలపాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఎస్ వైఎఫ్ నగర నాయకులు సంతోష్, వేణు, లోకేష్ పాల్గొన్నారు.

సీనియారిటీ ద్వారా ఎంఈవో పోస్టులు భర్తీ చేయాలి

కడప ఎడ్యుకేషన్, జులై 1, ప్రభాతవార్త:

ఎంఈవో-1 పోస్టులు పేరుతో భర్తీ చేస్తున్న ఎంఈవో పోస్టులను ఏకీకృత సీనియారిటీ అయిన ప్రభుత్వం పంచా యతీరాజ్ ఉపాధ్యాయుల ఉమ్మడి సీని యారిటీ ప్రాతిపదికనే భర్తీ చేయాలని పీఆర్టీయూ కడప నాయకులు శనివారం ఉదయం ఆర్జేడీకి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర పీఆర్టీయూ శాఖ పిలుపు మేరకు నేడు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్య, ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయాల్లో విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. జీఓ 154 ప్రకారం 1154 ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులను రద్దు చేసి వాటి స్థానంలో ఎంఈవో-1గా 13 పోస్టులను, ఎంఈవో-2గా 679 పోస్టు లను సృష్టించారని తెలిపారు. పలు జీవోల కింద క్లాస్-4 ప్రకారం ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎంఈవో పోస్టులను ఉమ్మడి యాజమాన్యంలో పనిచేసునతన్న స్కూలు అసిస్టెంట్లకు పదోన్నతుల ద్వారా కానీ, ఉమ్మడి యాజమూన్యంలోని గ్రేడు-2 ప్రధానోపాధ్యాయుల ట్రాన్స ఫర్ ద్వారా కానీ భర్తీ చేయాలని స్పష్టంగా ఉందని విన్నవించారు. అయితే హడా విడిగా ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎంఈవో పోస్టులను ఎంఈవో-1గా పేరు మార్చకుండానే సవరణ చేయకుండా భర్తీ చేస్తు న్నారని తెలిపారు. కార్య క్రమం లో పీఆర్టీయూ ఏపీ సంఘం నాయకులు రాష్ట్ర కార్యదర్శి, ప్రధానోపాధ్యా యు లు, పాఠ్యపుస్తక రచయిత మడితాటి నరసింహా రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్య క్షుడు ఏబీ రామకృష్ణరాజు, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బ య్య, జిల్లా నాయకులు బ్రహ్మదేవి ప్రసాద్,కృష్ణప్రసాద్, నాగరాజు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యం

పెద్దమండ్యం జూలై 1 ప్రభాతవార్త

అర్హులులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో జూలై1 నుండి గ్రామ వార్డు సచివాల యా ల వద్ద జగనన్నసురక్ష పేరుతో శని వారం పెద్దమండ్యం సచివాలయం వద్ద ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా అన్నమయ్య జిల్లా మైన్‌అధికారి రవి హాజరయ్యారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేపథకాలు అందని వారిని గుర్తించి వారికి అందించే లక్ష్యంగా అధికా రులు పని చేయాలన్నారు. ఎలాంటిఫీజులు లేకుండా సర్టిపికేట్లు అంద చేయా లన్నారు. సమస్యలు పరిష్కారానికి నెలరోజుల గడువు లోగా సమస్యలు పరిష్క రించాలన్నారు. ఈరోజు కార్యక్రమానికి జిల్లా సంయుక్త అధికారి హాజరు కావల్సి ఉండగా అనివార్య కారణాలవల్ల హాజరు కాలేక పోవడంతో అధికారులు నిరు తాహపడ్డారు. బండ్రేవులో జగనన్న సురక్ష కార్యమంను సర్పంచ్ భారతమ్మ అద్య క్షతన నిర్వహించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి పీరమ్మ, ఎంపిపి పూర్ణచంచంద్రికా రమేష్, తాసీ ల్దార్ రాము, ఎంపిడివో శ్రీధర్, ఎంఈవో రామక్రిష్ణా, సర్పంచ్ బాషా, ఎంపిటీసి జయరాం, ఈవోఆర్డీ జనార్దన, కార్యదర్శిజగన్ సచివాలయ సిబ్బంది, వాలం టీర్లు పాల్గొన్నారు.

పట్టుపరిశ్రమ రైతులకు అవగాహన

రామసముద్రం, జులై 1 ప్రభాతవార్త :

మండలంలో ఉన్న వ్యవసాయ కార్యాలయంలో శనివారం పట్టుపరిశ్రమ శాఖకు చెందిన అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సిరికల్చర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సిహెచ్‌రామచంద్రారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రైతులకు మల్బరీ మొక్కలు నాటిన రైతులు మండలంలో పట్లు పరిశ్రమ పంటలతో పోలిస్తే రైతుకు ఎంతో లాభదాయకంగా ఉంటుం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలు, సబ్సిడీలు రైతులు సద్వినియో గం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పట్టు పరిప్రమశాఖ సహాయ సంచాలకులు రామ్మోహన్, సిరికల్చర్ అధికార్లు రసూల్, రమణ, రైతు బరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఏ ఒక్క లబ్ధి పొందని అర్హులు ఉండకూడదు : ఎమ్మెల్యే

బ్రహ్మంగారి మఠం, జూలై 01 ప్రభాతవార్త :

ఏ ఒక్క లబ్ధి పొందని అర్హులు మిగిలి ఉండకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం జగనన్న సురక్ష పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని, అందులో భాగంగా శనివారం మైదుకూరు శాసన సభ్యులు శెట్టిపల్లె రఘురామి రెడ్డి, మండల ప్రత్యేక అధికారి నరసింహా రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని సోమిరెడ్డి పల్లె పంచాయతీ సచివా లయం-3 నందు ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో జడ్పీటీసి రామగోవింద రెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, ఎంపీడీవో వెంగముని రెడ్డి పాల్గొన్నారు. మండలంలో ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి ఒక్కరూ లబ్ధి పొందుతున్నారన్నారు. శనివారం ఉదయం కె.బసవాపురంలో ఎమ్మెల్యే రఘు రామి రెడ్డి గడప గడపకూ వెళ్ళి ప్రభుత్వం చేపడుతున్న నవరత్నాలపైన ప్రతి ఒక్కరి మహిళతో మీకు అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పార్టీ మండల అధ్యక్షులు మేకల రత్నకుమార్ యాదవ్, గొడ్లవీడు సర్పంచ్ చెన్నకృష్ణా రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ శంకర్ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అర్హులందరికి ప్రభుత్వ పథకాలు

మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి

మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :

జగనన్న సురక్ష పథకంతో అర్హులం దరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేయడమే కాకుండా, సచివా లయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలి పారు. శనివారం పట్టణంలోని అమ్మచెరువుమిట్ట, వైఎస్ఆర్ కాలనీ, ముజీబ్ నగర్, శివాజినగర్, రామారావుకాలనీ సచివాలయ పరిధుల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ వాలం టీర్లు, సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటా సర్వే నిర్వహించి అర్హులైన వారికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కులధృవీకరణ, ఆధాయ, భర్త్, వివిధ రకాల సర్టిఫికెట్లు కూడా వెంటనే అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం మున్సిపల్ వైస్‌చైర్మెన్ జింకా చలపతి, నూర్ అజాం మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా వైకాపా ప్రభుత్వం ప్రజలకు ప్రభుత్వ పథకాలను మంజూరు చేస్తొం దన్నారు. కౌన్సిలర్లు మేస్త్రీ శ్రీనివాసులు, ఆర్‌వి.శివారెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి అనేక పథకాలను ప్రవేశపెట్టా రన్నా రు. కార్యక్రమంలో కమీషనర్ ప్రమీల, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులపై అక్రమ అరెస్టులు ఆపాలి

మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలపై అక్రమ అరెస్టులు అపా లంటూ తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెం టరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంక టేష్ తెలిపారు. శుక్రవారం తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని సుధా కర్‌ను సోషల్ మీడియాలో స్థానిక ఎమ్మెల్యేపై పోస్టింగ్ పెట్టారని మదనపల్లె వన్‌టౌన్ పోలీ సులు అరెస్టు చేయడం జరిగిందన్నారు. శనివారం అతనిని మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ నివాసంలో కలసి పరామర్శించడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వం కక్షసాధింపు చర్యగా టిడిపి కార్యకర్తలు నాయకులపై అక్రమ కేసులు నమోదు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తొందన్నారు. ఇకనైనా ఇలాంటి అక్రమ కేసులను మానుకోవాలన్నారు.

ఆర్టీసి ఆదాయానికి కృషి చేయండి

డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి

మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :

ఆర్టీసి సంస్థ ఆధాయానికి ఉద్యో గులు కృషి చేయాలని వన్‌డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. శనివా రం వన్‌డిపో ప్రాంగణంలో ఉద్యోగులతో గేట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జూన్ నెలకు సంబంధించి 40.31 ఈపికే, 75ఓఆర్, 5.39కేపిఎల్ సాధించినందుకు ఉద్యోగులను అభినందించారు. జులై నెలలో కూడా అత్యధికం గా ఆర్టీసికి ఆదా యం వచ్చేలా కృషి చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి ఇష్టపడి సంతోషంగా ఉద్యోగం చేయాలన్నారు. అరుణా చలం, శ్రీహరికోటకు ఎక్కువగా ప్రత్యేక బస్సులు నడిపి ఆదాయం పెంచా లన్నారు.

వాసవీ క్లబ్‌చే ఉదయస్తమాన సేవలు

మదనపల్లెక్రైం, జులై 1 ప్రభాతవార్త :

పట్టణంలోని వాసవీక్లబ్ సంఘంచే భారత్‌హైస్కూల్‌లో శనివారం డౌన్‌టు డస్క్ ఉదయస్తమాన సేవలు అన్న కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా బండార వెంకటేశ్వర్లు, గుండా రమేష్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజాహితం, రైతుబంధు, రక్షకమిత్ర, ఆర్యవైశ్యనేస్తం, ఆపన్నులకు వితరణ వంటి కార్యక్రమాలతో వివిద రకాల సేవలు అందించారు. ఈ సందర్భంగా పేద మహళలకు వందమందికి చీరలు, పేద ఆర్యవైశ్య కుటుం బానికి నెలసరుకులు ఇవ్వడం, దేశ సైనికులకు నలుగురికి సన్మాన కార్యక్రమం వంటివి నిర్వహించారు. పలువురిని విసిఐ నుంచి వచ్చిన ఐఈసిలను సన్మానిం చడం జరిగింది. కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షులు నరేంద్రకుమార్, సెక్రటరీ అనిల్‌కుమార్, ట్రెజరర్ లక్ష్మీపతి, కోలా ప్రభాక్, జిల్లా అధికారులు, వాసవీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

జగనన్నసురక్ష క్యాంపు

రామసముద్రం, జులై 1 ప్రభాతవార్త :

మండలంలోని మినికి, చెంబకూరు గ్రామ సచివాలయాల్లో మొదలిరోజు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ అధికారి క్రిష్ణమూర్తి పాల్గొన్నారు. శనివారం వీరు మినికి పరిధిలోని సర్పంచ్ జమునమ్మ, ఎంపిపి కుసుమకుమారి అధ్యక్షతన సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ కారణాల వల్ల ప్రభుత్వ పథకాలు లబ్దిపొందని లబ్దిదారులు ఎవరైనా అర్హత కలిగి ఉంటే సురక్షలో అర్జీలు పెట్టుకుంటే ప్రభుత్వ పథకాలు లబ్ది పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బాస్కర్‌గౌడు, సింగిల్ విడో అధ్యక్షులు కేశవరెడ్డి, జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి, వైఎస్ ఎంపిపి రమణారెడ్డి, గంగాధర్‌నాయుడు, మండల సచివాలయ కన్వీనర్లు నంద కిషోర్ రెడ్డి, క్రిష్ణమూర్తి, రాజన్న, నాగరాజస్వామి, సచివాలయ కన్వీనర్లు శ్రీనివాసు లు, అదికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మళ్ళీ ఆదరించండి : ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

కురబలకోట, జులై 1 ప్రభాతవార్త :

అర్హులందరికి సంక్షేమ పథకాలు, సర్టిఫికెట్లు దక్కేలా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు చొరవ చూపాలని తంబళ్ళ పల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అంగళ్ళు, ముదివేడు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల ద్వారా ప్రతి కుటుంబానికి లక్షలాది రుపాయలు లబ్ది పొందారని తెలిపారు. ఇదివరకే పలు సంక్షేమ పథకాలు ధరఖాస్తు చేసుకొన్న వారందరికి మంజూరు అయ్యాయని చెప్పారు. ఇంకనూ తప్పిపోయిన వారు అర్హులుగా ఉంటే వారిని సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గుర్తించి నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికార చంద్రశేఖర్‌నాయక్, డిఎల్‌డిఓ లక్ష్మీపతి, తహశీల్దార్ బీమేశ్వర్ రావు, నాయకులు ఎంపిపి దస్తగిరిసాబ్, జడ్పిటిసి బైసాని జ్యోతి చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉమాపతిరెడ్డి, వైస్ ఎంపిపిలు రమణారెడ్డి, భూదేవి, ఆర్బీకే చైర్మెన్ శివశంకర్‌రెడ్డి, సర్పంచ్‌లు పోరెడ్డి విశ్వ నాథ్‌రెడ్డి, ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, రాయల్‌బ్రదర్స్ అంజాద్‌ఖాన్, ఫిరోజ్‌ఖాన్, సులోచన శ్రీనివాసులు, ఈశ్వర్, సోమిరెడ్డి, గ్రామ సెక్రటరీలు, విఆర్ఓలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రాణదాత వైద్యులు

కురబలకోట, జులై 1 ప్రభాతవార్త :

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేది వైద్యులేనని వారు దేవునితో సమానమని మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. శని వారం మిట్స్ కళాశాలలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు నిత్యం ఎంతోమందికి వైద్యసేవలు అందించి కాపాడు తుం డారని తెలిపారు. మిట్స్ కళాశాలలో సుమారు విద్యార్థులు, అధ్యాపక బృందం 7వేల మంది ఉన్నారని నిత్యం ఇక్కడప్రత్యేక వైద్యాధికారి వైద్యసేవలు అందిస్తుం టారని తెలిపారు. వైద్యాధికారి చెన్నై ప్రసాద్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కమాల్‌బాషా, దామోదర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

కురబలకోట, జులై 1 ప్రభాతవార్త :

అంగళ్ళు సమీపంలోని విశ్వం ఇంజ నీరింగ్ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. ఈ కళాశాలలో బిటెక్, ఎంటెక్ చదివిన పూర్వ విద్యార్థులు పాల్గొని కళాశాలతో ఉన్న అనుభవాలను గుర్తు చేసుకొన్నారు. ఈ కళాశాలకు తాము రుణపడి ఉన్నామని కొనియాడారు. ఈ కళాశాలలో జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో తాము ఉన్నతస్థాయికి వెళ్ళగలిగా మని పూర్వ విద్యార్థి అప్రఫ్, వెంకటసాయిలు అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో సెంటర్‌ఆఫ్ ఎక్సలెన్స్ పనులు అభివృద్ధి పరచాలని ప్రిన్సిపాల్ బి.రమణారెడ్డి కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్ బిడి వెంకటరమణారెడ్డి, అధ్యా పకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సివిల్ సర్జన్‌గా హరిగోపాల్ బాధ్యతలు స్వీకరణ

మదనపల్లెక్రైం, జులై 1 ప్రభాతవార్త:

మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో నూతనంగా సివిల్‌సర్జన్ హరిగోపాల్ శని వారం బాధ్యతలు స్వీకరించారు. మెడికల్ సూపరింటెండ్ పద్మాంజలి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఇదివరలోసివిల్ సర్జరీగా ఉన్న రామ్మూర్తి నాయక్ పలమనేరుకు బదిలి కావడంతో, పలమనేరులో పని చేస్తున్న హరిగోపాల్ మదనపల్లెకు వచ్చారు. ఈ సందర్భగా ఆయన మాట్లా డుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి శాయశక్తులా కృషి చేస్తా నన్నారు.

గెవితిమ్మరాయ స్వామికి ప్రత్యేక పూజలు

రామసముద్రం, జులై 1 ప్రభాతవార్త :

మండలంలోని ఉలపాడు పంచాయితీ దిన్నెపల్లె సమీపం లో వెలసియున్న మెరుకొండలో శ్రీ గెవితిమ్మరాయ స్వామికి శనివారం ప్రత్యేకంగా ఆలయ పూజరులు అభిషేకాలు నిర్వ హించారు. స్వామివారిని సుప్రభాతసేవతో స్వామి వారికి అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకొన్నారు. అలయ అర్చకులు అనీల్‌స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- విద్యుత్ శాఖ ఏఈలు చిన్నయ్య, మేరీ షర్మిల

బద్వేలు అర్బన్, జూలై 01 ప్రభాతవార్త :

విద్యుత్ భద్రతా వారోత్సవాల కార్యక్రమాన్ని శనివారం బద్వేలు విద్యుత్ శాఖ ఏడిఈ రవిచంద్ర శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ టౌన్ ఏఈ మేరీ షర్మిలా రాణి, రూరల్ ఏఈ చెన్నయ్య మాట్లాడుతూ విద్యుత్ వాడకంపై వినియోగదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ గృహ పరమైన ఏసీలు, ఫ్రిజ్‌లు, ఇతరత్రా పరికరాల నుండి అసాధారణ మైన శబ్దాలు వచ్చినా నైపుణ్యం కలిగిన వారిచే మాత్రమే మరమ్మ త్తులు చేయించుకోవాలన్నారు. తడి చేతులతో నీటిలో నిలబడి విద్యుత్ మోటర్లు, స్విచ్‌లను తాకకూడ దన్నారు. ఏ పని చేసినా విడిగా పాదరక్షలు ధరించాల న్నారు. ముఖ్యం గా వర్షాలు పడినపుడు పిడుగులు పడే సమయంలో 11 కేవి, 30 కేవి వైర్లకు దగ్గరగా ఉండకూడదన్నారు. విద్యుత్ సమస్యల పట్ల ప్రజలం దరు అవగాహన కలిగి ఉండాలని విద్యుత్ వారోత్సవాలలో భాగం గా వారు వినియోగ దారులకు విద్యుత్ సమస్యలపైన అవగాహన కల్పించారు. కార్యక్రమం లో లైన్‌మెన్లు మల్లిఖార్జున, నాగసుబ్బారెడ్డి, వలి, దినేష్, బాబ్జాన్, లైన్ ఇన్‌స్పెక్టర్ రమణ మరియు విద్యుత్ సిబ్బంది సుభాష్, వీరయ్య పాల్గొన్నారు.

శ్రీవారికి విశేష పూజలు

బద్వేలు అర్బన్, జూలై 01 ప్రభాతవార్త :

ఆషాఢ మాసం పురస్కరించుకొని పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం తెల్లవారు జామున ఆలయ అర్చకులు వీరేశాచార్యులు ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనతో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక అభిషేకం ఉభయదాతలుగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు డైరెక్టర్ చిన్ని చెంచురత న్నం, సతీమణి ప్రమీల, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మాలేపాటి సునీల్ కుమార్, సతీమణి నవలత, నాగేంద్ర స్టూడియో మెంటా వెంకట నాగేంద్ర, సతీమణి సౌజన్య లక్ష్మీ, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సతీమణి వసంత లక్ష్మీ, వెంకట సురేష్, సతీమణి అనూషా ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు.

పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఎస్ఎఫ్ఐ వినతి

బద్వేలు అర్బన్, జూలై 01 ప్రభాతవార్త :

పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి వినతిపత్రాన్ని సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు చుట్టుపక్కల ప్రాంతాలలో చదువుకున్న వందలాది మంది ఇంటర్మీడియేట్ విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, ఎంతో మంది విద్యార్థులు 10వ తరగతి అయిపోయి ప్రైవేట్ విదా య సంస్థల్లో చదవలేక మధ్యలోనే చదువు మానేయడం జరుగుతుందని, కాబట్టి బద్వేలు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని వారు కోరారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

- కార్పొరేటర్ వై.మాధవి, వైసీపీ నేత శ్రీరంజన్‌రెడ్డి

కడప కార్పొరేషన్, జులై 1, ప్రభాతవార్త:

రాష్ట్ర అభివృద్ధి వైఎస్.జగన్‌మోహన రెడ్డితోనే సాధ్యమని 20వ డివిజన్ కార్పొ రేటర్ వై.మాధవి, డివిజన్ ఇన్‌ఛార్జి శ్రీరం జన్‌రెడ్డిలు అన్నారు. శనివారం వారు మీడి యాతో మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు కడప నగరం నలుమూలలు అభివృద్ధి చెందింద న్నారు. అదే క్రమంలో 20 డివిజన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేశామని తెలిపారు. కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్‌బాబు, కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ సహాయ సహకారాలతో డివిజన్ అభివృద్ధి చేశానని తెలిపారు. జనరల్ ఫండ్, 14వ ఫైనాన్స్ కలిపి రూ.30లక్షలతో 20వ డివిజన్‌లో వైఎస్.విజయమ్మ పార్కును, కాలువల అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. పార్కు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. గడప గడప ఫండ్ రూ.20లక్షలతో కాలువలు నిర్మించినట్లు చెప్పారు. రాజీవ్ పార్కు రూ.1.20 కోట్లతో అభివృద్ధి చేసినట్లు వివరించారు. పార్కులో సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి కావస్తున్నాయన్నారు. సొంత నిధులతో రాజీవ్ పార్కు నందు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాజ

బీరం శ్రీధర్‌రెడ్డి విద్యా సంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

– బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా ఇన్‌ఛార్జి సగిలి గుర్రప్ప డిమాండ్

కడప వైద్యవిభాగం, జులై 1, ప్రభాతవార్త:

ఖాజీపేట మండలం కొత్తనెల్లూరు గ్రామం వద్ద ఉన్న బీరం శ్రీదర్‌రెడ్డి విద్యా సంస్థలు నడుస్తున్నాయి. ఈ సంస్థలలో 6వ తరగతి చదువుకుంటున్న సొహెల్ మృతిపై విచారణ చేసి అందుకు బాధ్యులైన బీరం శ్రీధర్‌రెడ్డి విద్యా సంస్థల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా ఇన్ ఛార్జి సగిలి గుర్రప్ప, జిల్లా అధ్యక్షుడు డీఎస్ జయరాం ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఈ విద్యా సంస్థల యందు విద్యార్థుల బాగోగుల కన్నా వేలకు వేలు లక్షలాది రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని విమర్శించారు. 6వ తరగతి చదువుతున్న సొహెల్ మృతి బాధాకరమని విద్యార్థి తొడకు గాయమైనట్లు ఉన్న దన్నారు. ఈ సంస్థలను అధికారులు పర్యవేక్షణ జరగకపోవడం వలన బీరం శ్రీధర్‌రెడ్డి విద్యా సంస్థల యాజమాన్యానికి అడ్డు అదుపు లేకుండా వ్యవహరించి చదుర్మార్గమని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బీరం శ్రీధర్‌రెడ్డి విద్యా సంస్థల గుర్తింపును వవెంటనే రద్దు చేసి అందుకు కారకులైన యాజ మాన్యాన్ని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఏపీజీబీ మేనేజర్ సుబ్బరాయుడు పదవీ విరమణ

కడప వైద్యవిభాగం, జులై 1, ప్రభాతవార్త:

స్థానిక నాగరాజుపేటలోని ఏపీజీబీ (ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్) సీనియర్ మేనేజర్ అన్నం సుబ్బరాయుడు పదవీ వవిరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1989లో ఉద్యోగంలో చేరాలని అప్పటి నుంచి బ్రహ్మంగారి మఠం, నందికొట్కూరు, బద్వేలు, పోరుమామిళ్ల, బి.కోడూరు, ఎర్రగుంట్ల, సి.కె. దిన్నె తదితర చోట్ల పని చేసి కడప నాగరాజుపేట బ్రాంచ్‌లో పదవీ వవిరమణ పొందాలని తెలిపారు. వృత్తి ధర్మంలో తనకు సహకరించిన సాహో ఉద్యోగులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏజీఎం శైలేంద్రనాథ్, జగదీశ్వర్‌రెడ్డి, రామ్మోహన్, రవీంద్ర నాథ్, మేనేజర్ పాల్గొన్నారు.

పెద్దముడియంలో జగనన్న సురక్ష

జమ్మలమడుగు, జులై 1, ప్రభాతవార్త:

పెద్దముడియం మండలం భీమగుండం గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, మండల తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, విస్తరణాధికారి, భీమగుండం సర్పంచ్, భూతమాపురం సర్పంచ్, భీమగుండం ఎంపీటీసీ సభ్యులు, ఇతర మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు, వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామస్థులకు అందించే ఉచిత సేవలను మండల అధికారుల ద్వారా పంపిణీ చేయడం జరిగింది. మొత్తంగా 226 సర్వీసులను అందించారు.

వేసవిలో సాగు చేసిన పత్తి పంట పరిశీలన

జమ్మలమడుగు, జులై 1, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలంలోని ముద్ద నూరు-2, కె.తిమ్మాపురం, పెనికల పాడు- 2 రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు మండలంలోని రైతు భరోసా కేంద్రాలను సందర్శించి రికార్డులను పరిశీ లించినట్లు తెలిపారు. తిమ్మాపురం గ్రామంలో రైతు కేతు మల్లికార్జునరెడ్డి వేసవిలో సాగు చేసిన పత్తి, పంటను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందించారు. రైతులు వేసవిలో సాగు చేసిన పంటలకు నీటి ఎద్దడి సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఏదైనా పంటలకు చీడ పీడలు ఆశిస్తే ఆర్బీకే సిబ్బందిని కానీ, తమ దృష్టికి కానీ తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది బి.నిహారిక జ్యోతి పాల్గొన్నారు.

జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

జమ్మలమడుగు, జులై 1, ప్రభాతవార్త:

జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామన ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగరవేయాలని ఉమ్మడి కడప జిల్లా ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు వెలగచర్ల శివయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మానికింది వెంకటేష్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నందు ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఉమ్మడి కడప జిల్లా ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు శివయ్య మాదిగ మాట్లా డుతూ ఎస్సీ వర్గీకరణపై అన్ని రాజకీయ పార్టీలు మాదిగలను మోసం చేసినం దుకు రాబోయే ఎన్నికల్లో మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు ఎంఎస్‌పీకి ఓటు వేసి అన్ని రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ మండలాలకు నూతన కమిటీలను ప్రకటించారు. జమ్మలమడుగు మండలం ఎంఎస్‌పీ అధ్యక్షులుగా పెద్దదండ్లూరు రాజు, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులుగా రవి కుమార్‌ను, మైల వరం మండలం ఎంఎస్‌పీ అధ్యక్షులుగా బొంతల నాగన్న, ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు నాగరాజును, పెద్దముడియం మండలం ఎంఎస్‌పీ అధ్యక్షులుగా సహ దేవుడు, ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులుగా సుబ్బరాయుడును, కొండాపురం మండల ఎంఎస్‌పీ అధ్యక్షులుగా రామదాసు, ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులుగా రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు చిన్న య్య, జిల్లా నాయకులు నరసింహులు, గంగరాజు, తులసి రాముడు, చంద్ర కుమార్, ఎంఆర్‌పీఎస్ జిల్లా కోకన్వీనర్ రామిగాళ్ల శ్రీనివాసులు, పుల్లన్న, నాగన్న, బొంతల ఓబులేసు, బాలన్న, రాంపుల్లన్న, సుబ్బరాయుడు, రామ సుబ్బయ్య, బ్రహ్మం, లక్ష్మీనారాయణ, గురుస్వామి, జయరాముడు, మబ్బు గురుశేఖర్, శంకర్, ప్రసాద్, వీహెచ్‌పీఎస్ మైలవరం మండలం అధ్యక్షులు కోటా రాముడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు మీ ఇంటికి అందడానికే జగనన్న సురక్ష

- మదనపల్లి ఆర్డీవో మురళి

బి.కొత్తకోట, జులై 1, ప్రభాతవార్త:

ప్రభుత్వం నిరుపేదలకు అందించాల్సిన సంక్షేమ పథకాను వారి ఇంటి గడపకే అందించే లక్ష్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశమని మదనపల్లి ఆర్డీవో మురళీ తెలిపారు. శనివారం మండలంలోని బీరంగి సచివాలయంలో బీరంగి, గూడుపల్లి సర్పంచ్‌లు వెంకటరమణ, గిరిజ రఘునాథరెడ్డి, ఎంపీటీసీ ఎల్లప్పల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష పథకంపై గ్రామ సభ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆర్డీవో మురళీ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలకు సంబంధించిన వ్యక్తిగత స్థాయిలో ఎదురయ్యే సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని తపనతో జగనన్నకు చెపుదాం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారన్నారు. బి.కొత్తకోట మండలంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పలు అభివృద్ధి పథకాలతో నడిపిస్తున్నారు. ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ, జడ్పీటీసీ రామచంద్రులు మాట్లాడుతూ నేడు బి.కొత్తకోట మండలం ప్రభుత్వ అభివృద్ధి పథకాలు ఎమ్మెల్యే చొరవతో చురుకుగా సాగుతున్నాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం బీరంగి, గూడుపల్లి పంచాయతీల పరిధిలోని పలువురు లబ్ధిదారులకు పలు రకాల సర్టిఫికెట్లను ప్రజాజా ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు అరుణ్‌కుమార్, బీరంగి పంచాయతీ కార్యదర్శి మానస, కోఆప్షన్ సభ్యులు నాసిర్, వీఆర్వో వెంకటేష్, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, మహిళా సంఘాలు, ప్రజలు పాల్గొన్నారు.

లిటిల్ స్కాలర్స్‌స్కూల్‌లో డాక్టర్స్‌డే సెలబ్రేషన్స్

మైదుకూరు జులై 1, ప్రభాతవార్త

మైదుకూరు పట్టణం బద్వేల్ రోడ్డులో గల లిటిల్ స్కాలర్స్ స్కూల్స్ నందు ఏర్పాటు చేసినటువంటి డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ నాగార్జున పాల్గొన్నారు. అనం తరం అయన మాట్లాడుతూ డాక్టర్ బి.సి రాయ్ 1882నాడు జన్మించారని డాక్టర్ గా ప్రజలకు అనేక సేవలు అందిస్తూ కలకత్తా మేయర్‌గా ఎదిగి వెస్ట్ బెంగాల్ కి సెకండ్ సీఎంగా ఉండి ఆయన వృత్తిని వదలకుండా ప్రజలకు సేవ చేయాలని ఎంతోకొంత సమయాన్ని ప్రజల కోసం కేటాయించి వైద్యాన్ని అందించేవారన్నారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ అన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురు పౌర్ణమి వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్ జులై 1, ప్రభాతవార్త

స్థానిక లైట్ పాలెం సెంటర్ లోని ఎంవిఎస్ ధ్యాన మందిరములో జులై 1,2,3 తేదిలలో శ్రీ కైవల్య సత్సంగ్ 13 వ వార్షికోత్సవము మరియు గురు పౌర్ణమి మహోత్సవములు బ్రహ్మశ్రీ, జగద్గురు కైవల్య తీర్థ స్వామి పర్యవేక్షణలో జరుపుతున్నామని కైవల్య సత్సంగ్ శిష్య బృందము తెలిపారు. ఉదయం 8-30 గంటల నుండి 1 గంట వరకు, తిరిగి సాయంత్రము భగవద్గీత పారాయణము, శ్రీ శంకరాచార్య విరచిత గురో రష్టకము, శ్రీ సద్గురు పాదు కాస్తవం, గురుగీత, విష్ణు సహస్ర నామ పారాయణం శిష్యుల ప్రవచనములు, కైవల్య తీర్థ స్వామి వార్ల, మాతృశ్రీ జ్ఞానేశ్వరమ్మ వార్ల అనుగ్రహ భాషణములు కలవని వివరించారు. జులై 3 వ తేదీన ఉదయం 7 గంటల నుండి గురు పూజ కార్యక్రమము జరుగునని పేర్కొన్నారు. ఆదోని, ఏమ్మిగనూర్, నంద్యాల, కర్నూల్,షోలాపూర్ నుండి గురువు శిష్య బృందము ఈ మూడు రోజుల గురు పౌర్ణమి వేడుకలకు విచ్చే స్తారని తెలిపారు.

శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

గోపవరం,జులై 1 ప్రభాతవార్త;

మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి ఆషాడ మాసం రెండవ శనివారం శని త్రయోదశి సందర్భంగా నిమ్మకాయల ప్రత్యేకాలంకరణ, ప్రత్యేక పూజలను నిర్వ హించారు. అనంతరం కన్నుల పండుగగా స్వామివారికి నిమ్మకాయల అలంకరణలను భక్తులు తిలకించారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అంద చేసారు.ఆలయ పూజారి శ్రీ పెంచలయ్య ఆద్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరి గింది. భక్తులందరికి సంపూర్ణారోగ్యాన్ని ప్రసాదించడమే కాకుండా వారి అభివృద్ధి విషయమై పూజారి పెంచలయ్య ప్రత్యేక పూజలను శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిర్వహించారు. నెల్లూరుకు చెందిన వెంకట సురేష్‌రెడ్డి, ధర్మపత్ని హెమలత ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహా యాన్ని అందచేసారు. కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ప్రతి వారం జరిగే ఈ పూజా కార్యక్రమాల పట్లా భక్తులు ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తూన్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణే వారోత్సవాల లక్ష్యం

ఏఈ చిన్నయ్య

గోపవరం,జులై 1 ప్రభాతవార్త;

విద్యుత్ ప్రమాదాల నివారణే వారోత్సవాల ప్రధాన లక్ష్యం అని గోప వరం విద్యుత్ శాఖాదికారి ఎం,చిన్నయ్య అన్నారు. జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలు ప్రారంభం అయిన విషయం తెలిసిందే.ఈ మేరకు శనివారం సురక్షిత విద్యుత్ వాడకంపై ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగం పట్లా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గృహం లో ఉన్న ఏసి,ఫ్రిజ్ లాంటి పరికరాలలో ఏవైనా సమస్యలు వచ్చినపుడు అను భవం ఉన్న వారితో మరమ్మత్తు చేయించుకోవాలన్నారు.విద్యుత్ ప్రమాదానికి గురైన వారిని ఎటువంటి పరిస్థితిలో తాకకుండా ఎండు కర్రతో బాదితున్ని విడ తీసి విద్యుత్ శాఖకు సమాచారాన్ని అందించాలన్నారు. పలు రకాలైన జాగ్రత్తలు పాటించాలని కార్యక్రమంలో తెలిపారు. కార్యక్రమంలో ఏఈ మేరీ షర్మిల, లైన్ మెన్లు వలి, దినేష్, బాబ్‌జాన్, లైన్‌ఐన్స్పెక్టర్ రమణ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ జెండా రూపకర్త పింగళిని మరవకూడదు

కడప వైద్యవిభాగం, జులై 1, ప్రభాతవార్త:

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం జనవరి 26 రిపబ్లిక్ డే రోజున మనం ఎంతో గౌరవంగా జాతీయ పతాకాన్ని ఎగరవేస్తాం. కానీ ఆ పతాకాన్ని తయారు చేసిన పింగళి వెంకయ్యను మరవకూడదని టీడీపీ కడప సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య అన్నారు. జులై 4వ తేదీన పింగళి వర్ధంతి ఆగస్టు 2వ తేదీన వారి జయంతి ఉత్సవాలను జిల్లా అధికారులచే ప్రభుత్వ పరంగా ఘనంగా నిర్వహించాలని కొండా సుబ్బయ్య కోరారు. ఈ సందర్భంగా రాయల్ కరీం సేవా సమితి అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా పింగళి యొక్క చిత్రాన్ని కొండా సుబ్బయ్య చేతుల మీదుగా కడప నగరంలోని నగరపాలక ఉర్దూ ఉన్నత పాఠ శాలలో ఇన్‌ఛార్జి హెడ్మాస్టర్ ఖాదర్‌బాషాకు అందజేశారు. కార్యక్రమంలో నగర ప్రముఖులు నాదెళ్ల దస్తగిరి పాఠశాల ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, కిరణ్‌కుమార్ స్వామి పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

లక్కిరెడ్డిపల్లె, జులై 1, ప్రభాతవార్త:

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతోనే జగనన్న సురక్ష కార్య క్రమాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలం లోని అనంతపురం గ్రామ సచివాలయంలో వాలంటీర్లు, గ్రామ ప్రజలతో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తూ ఉన్నారన్నారు. ప్రజలకు అవసరమైన 11 సర్వీసులు సర్టిఫికెట్లు వెంటనే ఉచితంగా అందజేస్తారని ప్రజలకు తెలిపారు. ఎక్కడికి వెళ్లకుండా తమ ఇంటి వద్దకే సేవలు అందుతాయని గతంలో ఏ ప్రభు త్వంలో జగనన్న ప్రభుత్వం ఉందని తెలిపారు. అనంతరం అర్హులైన లబ్ధి దారు లకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి, గడ్డం కల్యాణి, ప్రభాకర్‌రెడ్డి, మాజజీ సర్పంచ్ దుర్గయ్య, నియోజకవర్గ టాస్క్‌ఫోర్స్ అధికారిని రాధ, ఏపీఎం నిరంజన్, పంచాయతీ కార్యదర్వి సుదర్శన్‌రెడ్డి, వీఆర్వో పుష్పరాజ్ పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రజలకు రక్ష : ఎమ్మెల్యే

నందలూరు, జులై 1 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామ సచివాలయం-1 నిర్వహించి జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడా, నందలూరు మండల అధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లె గ్రామ సచివాలయం-1కు గాను 324 టోకన్లు రిజిస్ట్రర్ అయ్యాయని, అందులో 176 అభ్యర్థులు వచ్చాయి. అప్రూవల్ అయిన అభ్యర్థుల సర్టిఫికెట్ల సంఖ్య 147. అర్హులైన అభ్యర్థులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. అర్హులై ఉండి ఏ ఒక్కరు లబ్ది అందకుండా మిగిపోకూడదన్న తపనతో ప్రతి ఇంటిలో ఏ చిన్న సమస్య ఉన్నా దానిని పరిష్కరించాలని, చిత్తశుద్ధితోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లె సర్పంచ్ సూర్యనారాయణ, మండల జెసిఎస్ కన్వీనర్, నందలూరు మండల కోఆప్షన్ సభ్యులు కరిముల్లాఖాన్, రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మీనరసయ్య, అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్‌అమీర్, వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర విభజన ప్రధాన కార్యదర్శి నడివీధి సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ భూమన శంకరెడ్డి, తహశిల్దారు వైఎస్ సత్యానంద్, పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాన్ని తనిఖీ చేసిన రిజిస్ట్రార్

వైవీయూ జూలై 1, ప్రభాతవార్త

కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వ విద్యాలయంలోని వంటశాల, బాయ్స్ హాస్టల్‌ను శనివారం రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ.సురేంద్రనాథ్ రెడ్డి ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బాయ్స్ హాస్టల్లోని వంట శాల, స్టోర్ రూమ్, విద్యార్థుల గదులను పరిశీలిస్తూ కలియతిరిగారు. డైనింగ్ హాల్లో మధ్యాహ్నం విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అక్కడే భోజనం చేస్తున్న విద్యార్థులను భోజనం అందుతున్న స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన మెనూ పాటిస్తూ విద్యార్థులకు పౌష్టికా హారం అందించాలని వార్డెనుకు సూచించారు. మన ఇండ్లలో వంట చేసుకునే విధంగానే హాస్టల్ భోజనం రుచికరంగా వండాలని వంటచేసే సిబ్బందికి ఆదేశించారు. స్టోర్‌రూమ్‌లో బియ్యం ఇతర వస్తువులను శుభ్రంగా భద్రపరచా లని స్టోర్ రూం ఇంచార్జ్ కు ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా హాస్టల్ సిబ్బంది, వంట మనుషులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు సేవ లందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వై.పవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యాఖ్యలు చేయడం ప్రవీణ్‌కు తగదు

ప్రొద్దుటూరు జులై 01 ప్రభాతవార్త

ప్రొద్దుటూరులో భూమాఫియా వల్ల మూడు హత్యలు జరగబోతున్నాయని ప్రజలను భయభ్రాంతులను గురిచేసి శాంతి భద్రతలు కలిగించేలా ప్రవీణ్ చేసిన వ్యాఖ్యలను కౌన్సిలర్ వరుకుటి ఓబులరెడ్డి తీవ్రంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాధ్యత గల ప్రతిపక్ష నేతగా జరుగుతాయని ప్రకటించిన నేపథ్యంలో తన దగ్గర ఉన్న పూర్తి సమాచారాన్ని పోలీసుల అందిం చి వారి ప్రాణాలను కాపాడాల్సింది పోయి ఇంతవరకు పోలీసు విచారణకు అందుబాటులో లేకపోవడంపై అనుమానం వ్యక్తం కేవలం తన రాజకీయ ఉనికి కోసం ఇలాంటి చౌకబారు ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. ఏదో ఒక రకంగా ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పై అసాంఘిక కార్యక్రమా లు నిర్వహిస్తున్నారని నిత్యం విమర్శలు చేసేవాడు అన్నాడు కానీ ప్రస్తుతం ప్రజలను భయాందోళనకు గురి చేసే విధంగా అత్యధిక జరగబోతున్నాయని ప్రకటనలు చేయడం ప్రవీణ్‌కు తగదన్నారు. నిజంగా ప్రవీణ్ దగ్గర పూర్తి సమాచారం ఉంటే తక్షణమే పోలీసులకు అందించి వారి ప్రాణాలను కాపాడా లని పలికారు. ప్రవీణ్ వ్యాఖ్యలపై పోలీసులు కఠినంగా వ్యవహరించి నిజాన్ని నిగ్గు తేల్చాలని లేదంటే ఎమ్మెల్యే రాజ్యముల శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలో సోమవారం నుండి సత్యాన్వేషణ దీక్ష చేపడతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగడాల దస్తగిరి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ, మాజీ కౌన్సిలర్ రామ ముని రెడ్డి లు పాల్గొన్నారు.

సంక్షేమఫలాలు అందరికీ అందించడమే జగనన్న సురక్ష లక్ష్యం

ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు జులై 1, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అర్హ త గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్య మని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం 1వవార్డు సచివాలయం ఆవరణలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మంజూరైన ధ్రువీకరణ పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 23 నుండి 30 వరకు వాలంటీర్లు గృహసారథులు సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా మంజూరు చేశారన్నారు. అందులో భాగంగా 1వ వార్డులో మొత్తం 343 మందిని గుర్తించగా కుల ధ్రువీకరణ పత్రాలు 124 ఆదాయ ధ్రువీకరణ పత్రాలు 123 నూతన రేషన్ కార్డు సాధికా రిక సర్వే నుండి తొలగింపు అంశాల వల్ల సుమారు 20 మంది సంక్షేమ పథకా లు సాధించారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం, ఏ ముఖ్య మంత్రి చేయనంతగా అమ్మఒడి, నాడు నేడు మన బడి, తదితర పథకాలు జగన్ అందిస్తున్నారని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా కేవలం 1వ వార్డు పరిధిలో దాదాపు 15 కోట్ల అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కృషి చేసే వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరిగి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, కమిషనర్ పివి రమ ణయ్య ప్రసంగించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సరోజమ్మ, బొల్ల వరం వెంకటేశ్వర స్వామి దేవాలయం ఛైర్మన్ గోనా ప్రభాకర్ రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు, వాలంటీర్లు, గృహ సారథులు, ప్రజలు పాల్గొన్నారు.

మేలు జరిగి ఉంటేనే వైసిపిని ఆదరించండి

ప్రొద్దుటూరు జులై 1, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 2 వార్డు సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 188 మందికి మంజూరైన ధ్రువీకరణ పత్రాలను శనివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా ప్రజలకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకోగా జగనన్న సురక్ష ద్వారా రూపాయి ఖర్చు లేకుండా మంజూరు చేశామన్నారు. రెండవ వార్డులో సంక్షేమ పథకాల నగదు జమ 14 కోట్ల రూపాయలు లబ్ది చేకూర్చామన్నారు. వార్డు లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం సుమారు రెండు కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. జగనన్న సురక్ష ద్వారా ఉచితంగా ప్రజలకు అవసరమైన సేవలు తక్షణమే అందిస్తున్నా మన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి నీ దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆర్థిక భరోసా కల్పించారన్నారు. ప్రతి కుటుంబానికి జగన్ ప్రభుత్వం ద్వారా మేలు జరిగి ఉంటేనే తిరిగి జగన్‌ను ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నర సింహారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, హౌసింగ్ సొసైటీ చైర్మన్ ద్వార్సల భాస్కర్‌రెడ్డి, వార్డ్ కౌన్సిలర్, ద్వార్సల భారతి, వార్డు వైస్‌ఆర్సిపి ఇన్చార్జ్ గురునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, జిల్లా తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు బండారు సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య, వాలం టీర్లు, గృహ సారథులు, సచి వా లయ కన్వీనర్లు, సచివాలయ స

మండెం లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

చిన్నమండెం, జూలై 01ప్రభాతవార్త:

మండలంలోని దేవగుడిపల్లి గ్రామంలో జల్లా వాండ్లపల్లె సమీపంలో మాండవ్య నది ఒడ్డున వెలసిన మహిమాన్వితుడు మండెం లక్ష్మీ నరసింహస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వహించారు. ప్రతి శనివారం ఇక్కడికి మండల వాసులే కాక వివిధ ప్రాంతాల నుండి భక్తులు వస్తారు. వారిచేత ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేసి పూజారులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష విజయవంతం

సుండుపల్లి, జూలై 01ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజ లకు అన్ని రకాల ప్రభుత్వ సేవలు, ప్రజా పథకాలు అందాలనే పిలుపుమేరకు జగనన్న సురక్ష కార్యక్రమం సుండుప ల్లె, బాగంపల్లె సచివాలయం నందు ఎంపిడివో రామచంద్ర, మండల తహశీల్దార్ జి. రవి, స్పెషల్ ఆఫీసర్ గుణశేఖర్ ఫిళ్లైల ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో భాగంగా గ్రామ వాలంటీర్ల ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా 11 రకాల సేవ లు లబ్దిదారులకు ఉచితంగా అందివ్వడం జరిగింది. టి. సుండుపల్లి-2లో 335, భాగంపల్లి నందు 215 దరఖాస్తులు శనివారం క్యాంప్ డే నందు ప్రజలకు ఉచి తంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజమ్మ, భాగంపల్లి సర ్పంచ్ ఎం. శ్రీలత, ఈవోపిఆర్, ఆర్డీ సురేష్‌బాబు, డిప్యూటీ తహశీల్దార్ సు రేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సురేష్‌బాబు, రామ్మోహన్, ఫాల్గుణ, వెం కటేశ ్వర్లు, సచివాలయం కన్వీనర్లు, మండల నాయకులు, వాలంటీర్లు, సచి వాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల ఉచిత సేవలు

– మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి

బద్వేలు అర్బన్, జూలై 01 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నారని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ కన్వీనర్ ఈగ యద్దారెడ్డి, మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డితో పాటు పలువురు అన్నారు. ఈ సందర్భంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్ గుంతపల్లె క్రాస్ రోడ్ గుంతపల్లె సచివాలయం వద్ద నుండి జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వాలంటీరు వ్యవస్థను ఏర్పాటుచేసి ఇంటింటికీ వాలంటీర్లు వెళ్ళి ప్రజల సమస్యలను తెలుసుకొని రెండు, మూడు రోజులలోనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, రేషన్ కార్డులు, వివాహ పత్రాలు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, మ్యుటేషన్ వంటి 11 రకాల ఉచిత సేవలను చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజలకు ఎలాంటి రుసుము లేకుండా సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు ఉచితంగా అందించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో పలు రకాల ధృవపత్రాలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ సాయి కృష్ణ, 34వ వార్డు ఇన్‌ఛార్జ్ పూనిపర్తి అనిల్ కుమార్ రాజు, పుత్తా శ్రీరాములు, పంగా నారాయణ రెడ్డి, వార్డు కౌన్సిలర్, డిఈ సుమన్ రెడ్డి, ఏఈలు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోటకొండలో జగనన్న సురక్ష గ్రామసభ

– జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప

తంబళ్లపల్లె, జులై 1, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం నిరుపేద ప్రజల పాలిట కల్పతురువులా నిలిచిందని తంబళ్లపల్లె నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ బీసీ జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప పేర్కొన్నారు. శనివారం తంబళ్లపల్లె మండలంలోని కోటకొండలో సర్పంచ్‌లు అరుణ చంద్రశేఖర్, లాయర్ శంకర్ నాయక్, ఎంపీటీసీ కవిత పద్మనాభరెడ్డిల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకంలోభాగంగా నిరుపేద ప్రజలు తమకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు సమస్యల పరిష్కారం, రూపాయి ఖర్చు లేకుండా మీ ఇంటికే చేర్చే బాధ్యత అధికార యంత్రాంగం కృషి చేస్తున్నట్లు చెప్పారు. నేడు సీఎం జగన్ నిర్ణయంతో గ్రామ సభలలో ప్రజలు పెద్దఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారని కొనియాడారు. మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం పేద ప్రజల పాలిట ఓ వరమని కొనియాడారు. ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి చేసిన చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. వైకాపా మండల కన్వీనర్ చౌడేశ్వర మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీపతి, ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దారు శ్రీనివాసులు, ఏవో ఆనంద్‌కుమార్, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, ఐకేపీ సీసీ బద్రి, వాటర్ షెడ్ ఛైర్మన్ మల్లికార్జున, మార్కెట్ కమిటీ మెంబర్ కొక్కంటి భాస్కర్,ఉప్పురెడ్డి కుమార్, కార్యదర్శులు గాయత్రి, నాగమణి, నందా, అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ముస్లింలంటే ముఖ్యమంత్రకి ఎందుకంత ద్వేషం..!

గాజుల ఖాదర్ భాషా

రాయచోటి టౌన్ , జులై 1 ప్రభాతవార్త

ముస్లింలంటే ముఖ్యమంత్రికి ద్వేషమని అన్వర్ భాష అరెస్టుపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నోరు విప్పకపోవడం బట్టి చూస్తే ఆయనకు ముస్లింలపై ఎంత ప్రేమ ఉన్నదన్న విషయం స్పష్టంగా అర్థం అవుతుందని రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అబ్దుల్ సలాం, అలీషా, అన్వర్ బాషా లాంటి వాళ్లేకాదు, జగన్ ప్రభుత్వంలో 50 ముస్లింకుటుంబాలపై దాడి చేయడం జరిగిందని. 10మందిని అన్యాయంగా చంపేశారని ముస్లింలపై దాడి చేసి చంపుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి, స్పందించడం లేదన్నారు. అన్వర్ బాషా అరెస్ట్ పై మానవహక్కుల కమిషన్ కు, మైనారిటీ కమిషన్ కు ఫిర్యాదుచేస్తాం అని చెప్పారు. ముస్లింల స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు హరించి, వారిని వేధిస్తున్న జగన్ ఇంతకింత మూల్యం తప్పకుండా చెల్లించుకుంటా రని అన్నారు. వచ్చేఎన్నికల్లో ముస్లింలంతా ఏకమై జగన్మోహన్ రెడ్డికి బుద్ధిచెప్పి, చంద్రబాబుకు అధికారం కట్టబెట్టబోతున్నారని తెలిపారు. ఎక్కడో కారంపూడిలో 20వతేదీన జరిగిన సంఘటనకు అన్వర్ బాషాను బాధ్యుడిని చేస్తూ పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు బక్రీద్ పండుగ సందర్భంగా బాషాకుటుంబం సంతోషంగా ఉన్నసమయంలో, అతన్నిఅదుపులోకి తీసుకోవడాన్ని ఖండిస్తున్నామన్నారు. నరసరావుపేట పట్టణంలోస్థానిక పెద్దాయన ముస్లిం సమాజం ఆస్తుల్ని కాపాడేప్రయత్నంలో, స్థానిక ఎమ్మెల్యే దుర్మార్గానికి బలైపోయాడు.అన్వర్ బాషా అరెస్ట్ వ్యవహారంపై ముఖ్యమంత్రి ముస్లింలకు సమాధానం చెప్పాలన్నారు.

డాక్టర్ ఎస్ఎఫ్ బాషాకు ఘన సన్మానం

వేంపల్లె, జూలై 1, ప్రభాతవార్త :

వేంపల్లెలోని ప్రముఖ వైద్యులు ఎస్ఎఫ్ బాషాను ఏపీసీసీ మీడియా అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, తదితరులు ఘనంగా సన్మానించారు. శనివారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

దువ్వూరు, జులై 1, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఆయన ఇచ్చిన హామీలలో 99% నెరవేర్చామని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఏమేం చేశామనే విషయాలను కనుగొనేందుకు గడప గడపకు వెళ్తున్నామని ఏమైనా సమస్యలుంటే అక్కడే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జగనన్న సురక్ష ద్వారా అర్హత ఉండి ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకుండా ఉంటే దానిని విచారణ జరిపి అర్హత కల వారికి సంక్షేమ పథకాలు అందించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు వెళ్లేందుకు ఎటువంటి భయం లేకుండా వెల్తున్నామన్నారు. రైతులకు రైతు భరోసా ద్వారా ఏడాదికి రూ.13500 అందిస్తున్నామన్నారు. చంద్రబాబు హయాంలో ఉచిత పంటల బీమా రాలేదని రైతులు 5 సంవత్సరాలు కరవుతో బాధపడ్డారన్నారు. రుణమాఫీ, డ్వాక్రా, బంగారు రుణాలు మాఫీ అని చెప్పి అమలు చేయలేదని విమర్శించారు. అధిక వర్షాల వల్ల 2021-22లో పంటలు నష్టపోతే రూ.73కోట్లు పంటల బీమా నియోజకవర్గానికి అందించామని అలాగే ఈ ఏడాది మైదుకూరు నియోజకవర్గంలోని 5 మండలాలకు ఖరీఫ్ సీజన్‌కు రూ.15కోట్లు పంటల బీమా మంజూరైందన్నారు. ఎక్కువగా కేపీ ఉల్లి, పత్తి రైతులకు పంటల బీమా అందిందని తెలిపారు. మైదుకూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీమన్నారాయ నరెడ్డి, సర్పంచ్ వీరారెడ్డి, వైకాపా నాయకులు శంకర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ రమాకుమారి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి జగనన్న కృషి

వేంపల్లె, జూలై 1, ప్రభాతవార్త :

రాష్ట్రంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచి ఆర్.శ్రీనివాసులు అన్నారు. వేంపల్లె మండలంలోని ఇడుపులపాయలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల వినతులను సంతృప్తి స్థాయిలో పరిష్కరించడం, ఏ ఒక్కరు మిగిలిపోకుండా అర్హులందరికీ వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చే లక్ష్యంతో జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. సచివాలయాల ద్వారా ప్రత్యేక క్యాంపులు నిర్వహించి సమస్యలు పరిష్కారంతో పాటు లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సచివాలయాల వద్ద మండలస్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే ప్రత్యేక క్యాంపులలో అందే వినతులను అత్యంత వేగంగా పరిష్కరించే లక్ష్యంతో ఏడు రోజుల ముందే దరఖాస్తులను స్వీకరించడంతో పాటు టోకన్లను కూడా జారీ చేస్తామన్నారు. జగనన్న ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలిచే ఏకైక ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

రంగసముద్రం పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం

పోరుమామిళ్ళ రూరల్, జులై 01ప్రభాతవార్త:

రంగసముద్రం పంచాయతీ సచివాలయం-1 లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే దాసరి సుధలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మరింత మేలు చేసేందుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్దిదారులకు పరిష్కారం జరిగేలా జగనన్న సురక్ష కార్యక్రమం ఉపయోగపడుతుందని సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ వినియోంగిచుకోవాలని రంగసముద్రం పంచాయతీలో 950 అప్లికేషన్లు వచ్చాయని వాటన్నింటి ని లబ్దిదారులందరికీ ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కొంత మంది లబ్దిదారులకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు పత్రం అందజేశా రు. పంచాయతీరాజ్ సెక్రటరీ నాగార్జునరెడ్డి, రంగసముద్రం సర్పంచ్ ఇత్త రవిప్రకాష్‌రెడ్డి, ఎంపిడివో చంద్రమౌళి, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంపిటిసి కల్వకూరు రమణ, యువజన విభాగం అధ్యక్షులు గిరి, ప్రణీత్‌రెడ్డి, వైస్ ఎంపిపి సి. బాషా, రాజశేఖర్ జడ్పీటిసి ముత్యాల ప్రసాద్,

యువత క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి

– సుగవాసి ప్రసాద్‌బాబు



రాయచోటి, జులై 1 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని గాలివీడు లిరింగ్ రోడ్డు క్రికెట్ గ్రౌండ్ నందు శనివారం అన్నమయ్య ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో జరగనున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు,రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, అందరూ స్నేహభావంతో,ఐకమత్యంతో ఎటువంటి సమస్యలు లేకుండా టోర్నమెంట్ ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. క్రీడా పోటీలలో విజేతలకు విన్నర్స్ కు రూ.50 వేలు, రన్నర్స్ కు రూ.20 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేస్తారని ఆర్గనైజర్స్ దిలీప్ రాయల్,గణేష్ రెడ్డి,వీనిత్ నాయుడు,శ్రీధర్ రెడ్డి తెలియజేశారు. టిడిపి నాయకులు ,లాయర్ సతీష్ రెడ్డి,మన్నేరు రామాంజనేయులు,మాజీ కౌన్సిలర్ సహదేవా,బడిశెట్టి రవి,చెన్నకృష్ణ నాయుడు, శివా,జనార్ధన్, రామాంజులు నాయుడు,షబ్బీర్, ఎర్ర శివ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వాతావరణ బీమా జాబితాను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి

చిన్నమండెం, జూలై 01ప్రభాతవార్త:

మండలంలోని కొత్తపల్లె గ్రామ రైతు భరోసా కేంద్రంలో శనివారం జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ 2022 ఖరీఫ్ పంటలకు ప్రభుత్వం రైతులకు అందజేసే ఉచిత వాతావరణ బీమా జాబితాను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సోషియల్ ఆడిట్ మేరకు ప్రదర్శించారా లేదని విచారించారు. ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఈనెల 4, 5వ తేదీలోపల సంబంధిత రైతు భరోసా అధికారికి ఫిర్యాదు చేయాలన్నారు. ఇన్సూరెన్స్ అమౌంట్ ఈనెల 8వ తేదీన రిలీజ్ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గీత, ఎంపిడివోలు, రైతులు పాల్గొన్నారు.

కెఎస్ఆర్ఎంలో ఘనంగా స్నాతకోత్సవం

కడప, జులై 1, ప్రభాతవార్త:

కె ఎస్ఆర్ ఎమ్ ఇంజనీరింగ్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో బీ.టెక్ 2019 - 23 బ్యాచ్ వివిధ బ్రాంచీలలో పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు 6 వ స్నాతకోత్సవాన్ని జులై 1వ తేదీ శనివారం నాడు కళాశాల కే. ఓ.ఆర్.సభా సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎం.వెంకట రమణ మూర్తి సంచాలకులు డీప్ ఓషన్, మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్, సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ ఢిల్లీ వారి ద్వారా విద్యార్థులకు పట్టాలను అందించడంతో పాటు, బ్రాంచ్ వారీగా సివిల్ విభాగములో (రాగి దివ్య), ఈఈఈ విభాగంలో (డీ. కరిష్మా), మెకానికల్ విభాగంలో ఎం.కిరణ్ కుమార్, ఇ సి ఈ విభాగంలో (వి.యువరాజు), సీ యస్ పి విభాగంలో (ఎం.హరిస్వర్ రెడ్డి) లకు, కాలేజ్ టాపర్ ఈఈఈఈ విభాగం విద్యార్థినీ (డి.కరిష్మా) కీ ప్రశంసా పత్రం, మెడల్ అందించారు. ఆనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగేళ్లు ఇంజనీరింగ్ విద్య విద్యార్థులు సాధించిన మార్పులే కాకుండా, యువ ఇంజనీర్లు అటు సమాజానికి, ఇటు భావితరాల వారికి స్ఫూర్తిగా నిలవాలని, దేశానికి బాధ్యతాయుత మైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి, వారి యొక్క అంకిత భావం నిరంతర ప్రక్రియని సూచించారు. అనంతరం కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం సోలార్ టూ వీలర్ బైక్ పార్కింగ్ ఏర్పాటు, వై ఫై ఎనేబుల్ క్యాంపస్, ప్రముఖ దిగ్గజ సంస్థ జి ఎన్ డి సొల్యూషన్స్ రెండవ బ్రాంచ్ నీ ఏర్పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యానికి, అధ్యాపక బృందానికి తమ పిల్లలను ఉత్తమ పట్టభద్రులుగా తీర్చిదిద్దడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రత్యేక కృతజ్ఞలతతో పాటు, సంతృప్తినీ తెలియ చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి, కరస్పాండెంట్, సెక్రెటరీ అండ్ ట్రేసరరీ కందుల రాజేశ్వరమ్మ, జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం(అనంతపురం) నామిని డాక్టర్ ఎన్. వసుందర, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.ఎస్. ఎస్ మూర్తి, కే ఎల్ ఎం మహిళ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.. వి.రత్నమ్మ, వివిధ విభాగాల అధిపతులు, డీ న్ లు, ప్రోగ్రాం కన్వీనర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ పి.కిషోర్ కుమార్ రెడ్డి, వారి యొక్క సిబ్బంది, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష.. ప్రతి కుటుంబానికి రక్ష

పెండ్లిమర్రి, జులై 1, ప్రభాతవార్త:

జగనన్న సురక్ష కార్యక్రమం కమలాపురం నియోజకవర్గంలో పెండ్లిమర్రి మండలం చీమలపెంటలో 11 రకాల సర్టిఫికెట్లు మీ గ్రామ మరియు వార్డు సచివాలయాలలో ఎలాంటి రుసుము లేకుండా కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్ర నాథ్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే కాదు మొత్తం ప్రపంచంలోనే ప్రజలకు ఇన్ని పథకాలు మరియు ఇన్ని సేవలు అందిస్తున్న ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. మొత్తం 87 అభ్యర్థనలకు గాను, 86 అభ్యర్థనలు పూర్తి చేయడం జరిగిందన్నారు. కేవలం ఒక్కటి మాత్రమే రైస్ కారడ్డు అయిందని అది కూడా ఫోర్ వీలర్ హోల్డర్ అయినందున రద్దు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ బాలయ్య, తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్ రాజు, ఎంపీడీవో జగన్‌మోహన్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, మండల, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిదులు, అదికారులు, మరియు ప్రజలు పాల్గొన్నారు.

గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

– జిల్లా గ్రంథాలయ అధికారి అమీరుద్దీన్

గాలివీడు, జులై 01ప్రభాతవార్త:

గ్రంథాలయం సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిలా ్ల గ్రంథాలయ అధికారి అమీరుద్దీన్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని మనం- మన గ్రంథాలయం కార్యక్రమంలో భాగంగా స్థానిక గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయంలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. గ్రంథాలయంలో అవసరం మేర అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని పాఠకులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గాలివీడు-2 సచివాలయం వద్ద ఉన్న ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమి గ్రంథాలయం నిర్మాణానికి అనుకూలంగా ఉన్నందున రెజుల్యుషన్ పాస్ చేయించ వలసిందిగా లైబ్రేరియన్ రామచంద్ర నాయక్‌ను ఆదేశించారు. అంతేకాక గ్రంథాలయ అభివృద్ధికి సెస్ బకాయిలను ఇప్పించుకునే ఏర్పాటు చేసుకోవాలన్నారు.

నాణ్యమైన విద్యుత్తు పరికరాలు వాడితే ప్రమాదాలకు దూరం

డిఇ చంద్రశేఖర్‌రెడ్డి

రాజంపేట అర్బన్, జులై 1 ప్రభాతవార్త

విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ప్రజలు నాణ్యతతో కూడిన విద్యుత్తు పరికరాలను వాడడంతో పాటు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్‌కో డిఇ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం జాతీయ ఇందన భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు సిబ్బందితో పాటు ప్రచారం కోసం కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు బ్యానర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్తు ప్రమాదాలు నిర్వహించాలంటే ఎప్పుడు అప్రమత్తత అవసరం అన్నారు. ప్రధానంగా ఇళ్లల్లో ప్రతిఒ క్కరు ఎర్త్ పాయింట్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. తడి చేతులతో విద్యుత్తు పరి కాల జోలికి పోకూడదన్నారు. నీటిలో నిలబడి విద్యుత్తు మోటార్లను వేయడం, స్విచ్‌లను తగలడం చేయకూడదన్నారు. అవగాహన లేకుండా విద్యుత్తు మరమ్మతుల జోలికి పోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటి డిఎంహెచ్ఒ ఆకస్మిక తనిఖీ

నందలూరు, జులై 1 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంను డిప్యూటి డిఎంహెచ్ఒ చెన్నకృష్ణ శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అన్ని రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాలకు వస్తున్న రోగులను వైద్యసిబ్బంది సరైన వైద్యం అందిస్తున్నారా, సమయ పాలన పాటిస్తూ వైద్యం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు డాక్టర్లు, వైద్యసిబ్బంది మెరుగైన వైద్యం అందివ్వాలని తెలియజేశారు. అనంతరం డాక్టర్స్‌డే సందర్భంగా డాక్టర్ సృజన, డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డిలు, రాష్ట్ర సిహెచ్ఒల ప్రెసిడెంట్, మాజీ సిహెచ్ఒ పిల్లి పిచ్చయ్య ఆధ్వర్యంలో వైద్యసిబ్బందితో కలిసి కేక్ కటాచేయడం జరిగింది. అనంతరం మండలంలో జరుగుతున్న సౌమ్యనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు ఉదయం డిప్యూటి డిఎంహెచ్ఒ చెన్నకృష్ణ, రాష్ట్ర సిహెచ్ ఒల అధ్యక్షులు పిల్లి పిచ్చయ్య, డాక్టర్ సృజన, డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

పులివెందుల రూరల్, జూలై 1, ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఇన్ఛార్జి వైస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్‌లు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు పెద్దరంగాపురంలో శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగ